క్లుప్తంగా

వైఎస్సార్‌టీపీ గెలవాలని పాదయాత్ర



పాదయాత్రను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

భానుపురి : సూర్యాపేట ఎమ్మెల్యేగా వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిట్ట రాంరెడ్డి గెలుపొందేలా ఆశీర్వదించాలని కోరుతూ పార్టీ మైనార్టీ నాయకుడు రహమత్‌బాబా శుక్రవారం అర్వపల్లి దర్గాకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యాపేటలోని పార్టీ కార్యాలయం వద్ద పాదయాత్రను పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా పరిశీలకుడు బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, గోరంట్ల సంజీవ, సతీష్, అంజి, రాంబాబు, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలో సూర్యాపేట జనగామ (365బీ) జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌లో లైట్లు వెలగడం లేదని కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వై.దీన్‌దయాళ్ తెలిపారు. సెంట్రల్ లైటింగ్‌లో 50 శాతం లైట్లు కూడా వెలగడం లేదని, ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు, కాంట్రాక్టర్లకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

అర్వపల్లి : ఈ విద్యాసంవత్సరం ముగుస్తుండటంతో జాజిరెడ్డిగూడెంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ టి.శ్రీజ పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విద్యాసంవత్సరంలో పిల్లలు చూపిన ప్రతిభ, పిల్లలు అభివృద్ధి అంచనా గురించి వారి తల్లిదండ్రులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటా, పాటలతో కూడిన విద్య అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కడియం అంజమ్మ, తల్లులు బింగి ధనమ్మ, బొబ్బలి లావణ్య, సూరు మహేశ్వరి పాల్గొన్నారు.

ప్రకృతి వనం గేటు ధ్వంసం



ధ్వంసమైన గేటు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని పాతర్లపహాడ్ పల్లె ప్రకృతి వనం గేటును గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఈ పల్లె ప్రకృతి వనానికి గ్రామ పంచాయతీ సిబ్బంది సాయంత్రం వేళ గేటుకు తాళం వేశారు. శుక్రవారం ఉదయానికి ఈ గేటును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి షమ్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చేయాలి



పశుసంవర్ధక శాఖ అధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భానుపురి : రాష్ట్రవ్యాప్తంగా గొల్ల కురుమలకు ప్రభుత్వం అందజేస్తున్న గొర్రెల పంపిణీకి బదులుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కార్యాలయంలో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పంచుగట్ల శ్రీనివాస్‌యాదవ్, గోపనబోయిన రవియాదవ్, యాదవులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించొద్దు

కోదాడరూరల్ : పండ్ల వ్యాపారస్తులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకోవాలని పట్టణ సీఐ ఆంజనేయులు సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐను పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు ఎస్‌కే. నయీం ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు శుక్రవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకుంటామని వారు సీఐకి తెలిపారు.

‘రంజాన్’కు ఈద్గాల ముస్తాబు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- వేడులకు హాజరుకానున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

సూర్యాపేట రూరల్ : రంజాన్ పండుగను ముస్లింలు శనివారం ఘనంగా నిర్వహించనున్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తారు. దీక్షలు ముగిసిన తర్వాత రంజాన్‌ను పురస్కరించుకొని సూర్యాపేట పట్టణ పరిధిలోని 13వార్డు గాంధీనగర్ సమీపంలో ఉన్న ఈద్గాలో ప్రార్థనలు చేస్తారు. దీంతో ముస్లింలు ప్రార్థనలు చేసేందుకు వీలుగా ఈద్గాలో అధికారులు అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు పూర్తి చేశారు. ముస్లింలు సుమారు 10వేల మందిపైనే ఈద్గాకు రానున్నట్లు ముస్లిం పెద్దలు చెబుతున్నారు. ప్రార్థనలు చేసే ముస్లింలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈద్గాలో ముస్లింకు చేతులు కడుక్కునేందుకు వీలుగా మంచినీటి నల్లాలు ఏర్పాటు చేశారు. కూర్చొని ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా ఎండవేడిమి తలగకుండా ఈద్గా మొత్తం టెంట్లు వేశారు. ఈద్గా లోపల చెత్తాచెదారం లేకుండా మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. రంజాన్ వేడుకల్లో భాగంగా ఈద్గాలో ముస్లింల ప్రార్థనల్లో పాల్గొనేందుకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.



గాంధీనగర్‌లోని ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ముస్లింలకు తోఫా అందజేత

సూర్యాపేట రూరల్ : రంజాన్ పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని బాలెంల, కాసరబాద గ్రామాల్లో ముస్లిం కుటుంబాలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కొల్లు రేణుక, ఎంపీటీసీ బంటు నాగమ్మ, సంతోష్‌గౌడ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : రంజాన్ పండుగ పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ముస్లింలకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బోడపట్ల సునీత శ్రీను, నంద్యాల జనార్దన్ రెడ్డి, జాల మానస జయరాం, కంచర్ల నిర్మల గోవిందరెడ్డి, గుగులోతు కవిత, ధరావతు సుజాత తదితరులు పాల్గొన్నారు.

సర్వమత సంప్రదాయాలకు ప్రాధాన్యం

పెన్‌పహాడ్ : సర్వమత సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, దోసపహాడ్ గ్రామాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో ముస్లింలకు రంజాన్‌తోఫాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీపుద్దిన్, మేకల శ్రీనివాస్, పేర్ల శ్రీధర్, విద్యాసాగర్, జగన్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలోని మజీద్‌లో ముస్లింలకు ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫా దుస్తులను పంపిణీ చేసి, అనంతరం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, నాయకులు దోమల బాలమల్లు, కన్నెబోయిన మల్లేష్, ఆవుల వెంకన్న, ముస్లిం మత పెద్దలు మోయినోద్దీన్, సైదా, యాకూబ్, షఫీ, నాగుల్‌మీరా, ఎస్‌కే.బాబా, జానీ, సయ్యద్, బడేసాబ్, ఆయా గ్రామాల ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో రంజాన్ తోఫా అందజేస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

కేసీఆర్‌తో పేదల జీవితాల్లో వెలుగులు



పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం



తిరుమలగిరి : గుండెపురిలో కంటి వైద్యశిబిరం ప్రారంభిస్తున్న ఎంపీపీ స్నేహలత

పెన్‌పహాడ్ : సీఎం కేసీఆర్ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. శుక్రవారం సింగారెడ్డిపాలెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు మెరుగైన కంటి వైద్యం అందించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీపుద్దిన్, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, పేర్ల శ్రీధర్, వెంకన్న, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తిరుమలగిరి ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. శుక్రవారం గుండెపురి గ్రామంలో 2వ విడత కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, సర్పంచ్ పాక రేణుకవెంకన్న, ఎంపీటీసీ జమ్మిలాల్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, క్యాంపు డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, పంచాయతీ కార్యదర్శి కె.మంగ, సరిత, ఝాన్సీ, రజిత, ఎల్లేష్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వర్షం

చివ్వెంల : మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడుస్తుందేమోనని రైతులు భయాందోళనకు గురయ్యారు. ప్రభుత్వం నుంచి టార్పాలిన్ కవర్లు రాకపోవడంతో రైతులు కిరాయి పట్టాలు తీసుకెళ్లి ధాన్యంపై కప్పుకుంటున్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండలంలో శుక్రవారం గాలి దుమారంతో కూడిన వర్షం కురిసింది. పొద్దస్తమానం వాతావరణం బాగానే ఉన్నా రాత్రి కాగానే ఒక్కసారిగా ఉరుములు, మెరుపుల వర్షం ప్రారంభమైంది. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యంపై పట్టాలు కప్పుకోవడానికి రైతులు నానా ఇబ్బందులు పడ్డారు.

పెన్‌పహాడ్ : మండలంలోని గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులపై పట్టాలు కప్పుకునేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు. కొన్ని చోట్ల ధాన్యం రాసులు తడిసి ముద్దయ్యాయి. మరికొన్ని చోట్ల వరి పొలాలు నేలమట్టవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఈఎస్ఐ కార్డుపై ఉచిత వైద్యం

సూర్యాపేట : ఈఎస్ఐ కార్డు కలిగిన అర్హులకు హెల్తీపై హాస్పిటల్‌లో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్‌గా పూర్తి ఉచిత సేవల్ని అందించనున్నట్లు హాస్పిటల్ వ్యవస్థాపక చైర్మన్ మతకాల చలపతిరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారికి అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించటంతో పాటు హాస్పిటల్లో ఇన్ పేషెంట్‌గా అడ్మిట్ చేసుకొని శస్త్రచికిత్సలు, మందులు, రూమ్ సౌకర్యాలు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.

లబ్ధిదారుల ఎంపిక

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో నిర్మించిన 60 డబుల్ బెడ్ రూం ఇళ్లకు శుక్రవారం కోదాడ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఆర్డీఓ కిషోర్‌కుమార్ డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. గతంలో గ్రామ సభలు నిర్వహించి 60 ఇళ్లకు గాను 72 మందిని అర్హులుగా గుర్తించారు. వీరిలో రామాపురంనకు చెందిన కుక్కల పుష్పమ్మకు కలెక్టర్ ఇచ్చిన జీఓ ప్రకారం ఒక ఇళ్లు కేటాయించారు. మిగిలిన 59 ఇళ్లలో రిజర్వేషన్ ప్రకారం 29 ఇళ్లను ఎస్సీలకు, 30 ఇళ్లను బీసీ, ఇతర కులాలకు చెందిన వారికి కేటాయించారు.

దాతల సాయం అభినందనీయం



గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్



నూతనకల్ : దాతను సన్మానిస్తున్న సర్పంచ్ మరాటి రామస్వామి, తదితరులు

మద్దిరాల : దాతల సాయం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు చిలక శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుధాకర్ ఇండస్ట్రియల్ సూర్యాపేట వారి సహకారంతో రూ.50వేల విలువగల ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, అల్మారా, బ్లాక్ బోర్డులు, బల్లాలను మీలా వాసుదేవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలక శ్రీనివాస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండా రమేష్, శర్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం కోసం కృషి చేస్తున్నట్లు సుధాకర్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ మీలా వాసుదేవ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుధాకర్ పీవీసీ సౌజన్యంతో నీటిశుద్ధి ప్లాంట్, గ్రీన్ బోర్డులు, ఫర్నిచర్, బీరువాలు వంటి రూ. 50వేల విలువైన సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాటి రామస్వామి, ఎంఈఓ రాములు నాయక్, ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, ఆమంచి అచ్చుతశర్మ, ఉపాధ్యాయులు చెవగాని వెంకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌కు శుక్రవారం సుధాకర్ పీవీసీ డైరెక్టర్ మీలా వాసుదేవ్ ఫర్నిచర్, గ్రీన్‌బోర్డులు, బీరువాలు, వాటర్‌ప్లాంట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, ఎంఈఓ బోయిని లింగయ్య, హెచ్‌ఎం వి.శ్రీనివాస్, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మద్దిరాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



అర్వపల్లి : కాసర్లపహాడ్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటా వేస్తున్న హమాలీలు



పెన్‌పహాడ్ : మహ్మదాపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

మద్దిరాల : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో పోలుమల్ల, గోరెంట్ల, చౌళ్లతండా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, ఏఈఓ అనూష, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, కన్న వీరన్నగౌడ్, మోడెం వెంకన్న, ఎంపీటీసీలు శిరంశెట్టి వెంకన్న, ఏలేటి ఉమా మల్లారెడ్డి, సర్పంచ్‌లు లౌవుద్యా వెంకన్న, శిలివేరు భవాని లింగరాజు, దామెర్ల వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్లు పాతూరి లింగారెడ్డి, మట్టిపెల్లి లింగయ్య, బద్దం సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, వద్దాణం మధుసూదన్, వల్లపు రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాసర్లపహాడ్‌లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సెర్ప్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ గ్రామంతోపాటు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెర్ప్ ఏపీఎం మల్లేష్, సీసీ సుధాకర్ కోరారు. కార్యక్రమంలో వీఓఏ అజీమ, నిర్వాహకుడు మోదాల లింగమల్లు, హమాలీలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, సర్పంచ్ కొండేటి రజనీసుధాకర్, ఎంపీటీసీ కొండేటి పవన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, ఏపీఎం అజయ్ నాయక్, సముద్రాల రాంబాబు, ఉపసర్పంచ్ లాలు, సంఘబంధం అధ్యక్షురాలు దేవ్లీ, సీసీ సైదులు, భద్రమ్మ, సైదా, భిక్షం, సక్కు, రైతులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్కలకు నీరు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



గుడిబండలో నర్సరీని పరిశీలిస్తున్న ఏపీడీ

సూర్యాపేట : నాటిన మొక్కలను, చెట్లను సంరక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం వాటరింగ్ డే సందర్భంగా పట్టణంలోని 23వ వార్డులో మొక్కలకు నీరు పోసి మాట్లాడారు. ప్రతి వార్డులో మొక్కలు చనిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యజానీ, ఎఫ్ఆర్ఓ వసుంధర, నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో అలసత్వం వహిస్తే చర్యలు

కోదాడరూరల్ : హరితహారంలో నాటే మొక్కల పెంపకంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఏపీడీ డాక్టర్ పెంటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండలో గల నర్సరీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. హరితహారం కార్యక్రమం చేపట్టే నాటికి మొక్కలను ఉండాల్సిన ఎత్తులో పెంచి నాటేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వేసవి కాలంలో మొక్కల సంరక్షణకు పంచాయతీ సిబ్బంది గ్రీన్‌షేడ్‌లు ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం వేళల్లో నీరు పెట్టాలని చెప్పారు. నర్సరీల్లో 11 వేల మొక్కలకు గానూ 90 శాతమే ఉన్నాయని, అందులో చాలావరకు మొలక దశలోనే ఉన్నాయని, మొక్కల పేర్లతో సూచిక బోర్డులు లేవని, రిజిస్టర్ నిర్వహణ లేదని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉపాధిహామీ పనుల్లో రోజుకు 200 మంది కూలీలకు పని కల్పించాలని, పనిచేసే చోట నీడ, తాగునీటి వసతిని ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, ఏపీఓ రానియా, ఈసీ నాగేశ్వరరావు, టీఏ సతీష్, కారదర్శి ఫాతిమా తదితరులు ఉన్నారు.

ప్రజాసమస్యలను గాలికొదిలేసిన అధికారులు

మోతె : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముప్పాని ఆశ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పలు గ్రామాల్లో తాగునీరు లేక, మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. అయినా సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఎంపీపీకి విన్నవించారు. రాఘవాపురంలో గత నాలుగు సంవత్సరాల నుంచి విద్యుత్ సమస్య పరిష్కారం కావడం లేదని సర్పంచ్ గుండాల గంగులు విద్యుత్ అధికారులను నిలదీశారు. ప్రతి సర్వసభ్య సమావేశంలో విద్యుత్ సమస్యపై ఎంపీపీకి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాఘవాపురంలో ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రం ఎందుకు ఏర్పాటు చేయలేదని సర్పంచ్, ఎంపీటీసీ మద్ది మధుసూదన్‌రెడ్డి వ్యవసాయాధికారులను ప్రశ్నించడంతో త్వరలో ఏర్పాటు చేయిస్తామని వారు సమాధానం చెప్పారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలు ఉదయం పది గంటల వరకు పనులు ముగించుకొని ఇళ్లకు చేరాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లారావు, ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



పెన్‌పహాడ్ : అనంతారంలో రామచంద్రమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి



మద్దిరాల : మృతుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న శ్రీకాంత్‌రాజ్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బైరెడ్డి పెద్ద మట్టారెడ్డి భార్య బైరెడ్డి రామచంద్రమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో మృతురాలి కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మామిడి రేవతిపరంధాములు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, చిట్టెపు నారాయణరెడ్డి, పొదిల నాగార్జున, తూముల ఇంద్రసేనారావు, కట్ల నాగార్జున, దంతాల వెంకన్న, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ప్రణయ్, విజయ్, సైదులు, దేవయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి పరామర్శ

మద్దిరాల : ఇటీవల హైదరాబాద్‌లోని కుషాయిగూడలో జరిగిన అగ్నిప్రమాదంలో మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన రేట్నేని జన్నయ్య కుమారుడు రేట్నేని నరేష్, కోడలు సుమ, చిన్న మనువడు జస్విత్ మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ శుక్రవారం రెడ్డిగూడెంలో మృతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరేష్ పెద్ద కుమారుడు హోత్విక్ చదువుకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. క్వింటా బియ్యం అందజేశారు. ఆయన వెంట ఆరాధ్య ఫౌండేషన్ మండల బాధ్యుడు తన్నీరు మహేష్, తునికి బద్రి, కట్కోజు నాగరాజు, శిలివేరు బాలకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు గుర్తింపు కార్డుల పంపిణీ



కార్మికులకు కార్డులు అందజేస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : వస్తువులు, సరుకులను ఎగుమతి, దిగుమతి చేస్తూ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులందరికీ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నెమ్మికల్‌లో హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. సమాజం పురోగతి సాధించడంలో హమాలీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల సాధనకు ఈ నెల 29న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో హమాలీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబ్బయ్య, విజయ రెడ్డి, నాయకులు గంగయ్య, శ్రీనివాస్, నరసింహ సోమయ్య, జైల్ సింగ్, వెంకన్న, జానయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఎర్రజెండా ఎగరాలి



మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

దురాజ్‌పల్లి : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వాడవాడలా ఎర్రజెండా ఎగరవేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ కార్మికులకు విముక్తి కల్పించింది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ప్రపంచంలో సగభాగం ఎర్రజెండా నాయకత్వంలో పనిచేస్తూ సోషలిస్టు భావజాలంతో పాలన సాగిస్తుందన్నారు. మే 1న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ఎర్రజెండా కవాతును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, వన్ టౌన్ కార్యదర్శి ఎలుగురి గోవింద్, త్రీ టౌన్ కార్యదర్శి మేకన బోయిన శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలి

తుంగతుర్తి : మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వీఎన్ భవన్‌లో పార్టీ ముఖ్యకార్యకర్తల సమాశంలో పాల్గొని మాట్లాడారు. 100 ఏళ్ల పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికులంతా ఐక్యంగా ఉండాలన్నారు. ప్రభుత్వం పనికి తగిన వేతనం, పని భద్రత కల్పించాలన్నారు. మే 1 నుంచి 7వ తేదీ వరకు గ్రామాల్లో, పట్టణాల్లో ఎర్ర జెండా ఎగరవేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్, నాయకులు కందాల శంకర్‌రెడ్డి, భాస్కర్, ఉప్పలయ్య, వజ్ర శ్రీను, గడ్డం ఎల్లయ్య, విష్ణుమూర్తి, ముత్తయ్య, రమేష్, విజయమ్మ, లక్ష్మి, జనయ్య, సైదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు- మన బడిలో భాగంగా రూ.36.69 లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాలను పెంపొందించే ఉక్కు సంకల్పంతో ప్రభుత్వం మన ఊరు- మన బడి పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ సరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్, మండల నాయకులు సుంకర అజయ్‌కుమార్, ఎలక వెంకటరెడ్డి, కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, ప్రదీప్, షేక్ సైదా, ఎలక కవిత, మణికంఠకుమార్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



మాధవరంలో మన ఊరు- మన బడి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్